# మున్సిపాలిటీ అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

- నువ్వు రోజు స్నానం చేస్తున్నావుగా
- కాలకృత్యాలు తీర్చుకుంటున్నావుగా
- పెర్ఫ్యూమ్ కొట్టుకుని బయటకు వస్తున్నావుగా
- గిరిజనలు మనుషులు కాదా
- 10 రోజులు నీరు రాకపోతే వారు ఎలా జీవించాలి
- అంటూ ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ప్రజల సమక్షంలో చివాట్లు పెట్టిన ఘటన ఇది



**కావలి, ఏప్రిల్ 18, వుదయం ప్రతినిధి:** కావలి మున్సిపాలిటీ 36వ వార్డ్ పెంకులు ఫ్యాక్టరీ చెరువుకట్ట సంఘం గిరిజన ప్రాంతాల్లో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం పర్యటించారు. వార్డు ఇంచార్జ్ తాతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విచ్చేసి ప్రజల నుంచి వస్తున్న సమస్యలు తెలుసుకున్నారు. 10 రోజులుగా ఆ ప్రాంతానికి మున్సిపల్ నీరు రాకపోవడం, ట్యాంకర్లతో నీరు సరఫరా చేయకపోవడం పై స్థానిక ప్రజలు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో అధికారులతో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లారు. స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. నీరు అందుబాటులో లేకపోవడంతో చెరువు నీళ్లతో స్నానాలు చేస్తుంటే చిన్నపిల్లలకు చర్మ వ్యాధి సమస్యలు వస్తున్నాయని స్థానిక మహిళలు ఎమ్మెల్యేకి తెలియజేశారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు స్పందించిన ఎమ్మెల్యే క్రిష్ణా రెడ్డి మున్సిపల్, విద్యుత్, సచివాలయం అధికారుల సమన్వయంతో తక్షణమే ఆ ప్రాంతానికి నీటి సరఫరా చేయడంతో పాటు శాశ్విత పరిష్కారంగా తస్కరణకు గురైన మోటర్ ను కొనుగోలు చేసి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతోపాటు సిమెంట్ రోడ్ నిర్మాణం తక్షణమే మొదలుపెట్టి, పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బడా బాబులు నివసించే ప్రాంతాల పై ఉన్న శ్రద్ధ పేదల నివసించే ప్రాంతాల పై కూడా ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి హితవు పలికారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు నాయకులు రవి, ఏకుల హరి, మద్దు శ్రీనివాసులు, తదితర పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పైపు లైన్ ద్వారా నీరు సరఫరా:గత సంవత్సరం క్రితం చెరువు కట్ట గిరిజన కాలానికి చెరువు కింద ఉన్న బావి నుంచి నీరు సరఫరా నిమిత్తం పైప్ లైన్లు వేసి దానికి మోటార్ కూడా అమర్చి ఉంచారు. అయితే ఆ మోటార్ దొంగతనమునకు గురి కావడంతో ఈ ప్రాంతం గిరిజనులు మంచినీటికి తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దృష్టికి ప్రజలు తెచ్చిన వెను వెంటనే, ఇదే రోజు గంటల వ్యవధిలో తిరిగి మున్సిపాలిటీ ద్వారా నూతన మోటార్ తెచ్చి అమర్చి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయించడంతో గిరిజన మహిళలు సంతోషంతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కి ధన్యవాదములు తెలిపినట్లు స్థానిక ఇంచార్జ్ తాత వెంకటేశ్వర్లు తెలిపారు. పుర ప్రాంతంలో అందులోనూ గిరిజన మహిళల అవస్తలు గ్రహించి, వారికి అత్యవసర సేవలను అందించిన ఘనత ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కే దక్కింది అని తాత వెంకటేశ్వర్లు తెలిపారు.

## క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో 47 మంది ఎంపిక




**కావలి, ఏప్రిల్ 18, వుదయం ప్రతినిధి:** కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో శనివారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. ప్రముఖ సంస్థలు సుథర్ ల్యాండ్, ఫస్ట్ సోర్స్, అల్ట్రాయిస్ట్ ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ డ్రైవ్‌కు సుమారు 90మంది డిగ్రీ మరియు బి.టెక్ విద్యార్థులు హాజరయ్యారు. సుథర్ ల్యాండ్ సంస్థకు 14 మంది, ఫస్ట్ సోర్స్ సంస్థకు 12 మంది అల్ట్రాయిస్ట్ సంస్థకు 21 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి మాట్లాడుతూ మొత్తం 47 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ సంస్థల్లో ఎంపిక కావడం కావలి ప్రాంత వాసులకి గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు మంచి దారులు ఏర్పరచుకున్నందుకు అభినందనలు తెలిపారు. క్యాంపస్ డ్రైవ్‌ను విజయవంతం చేసిన సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు మరియు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

కావలి ప్రాంత విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకుని తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఐదు లక్షల ప్రమాద భీమా అందజేసిన ఎమ్మెల్యే



కావలి, ఏప్రిల్ 18, వుదయం ప్రతినిధి:కావలి రూరల్ మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యురాలు గంటా గీతాంజలి విద్యుత్ షాక్ కు గురై ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంత్రి నారా లోకేష్ పంపిన 5 లక్షల రూపాయల సహాయంను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం గీతాంజలి భర్త కృష్ణమూర్తి కి ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం గ్రామ నాయకులు మక్కే శ్రీహరి, కోసూరి వెంకటేశ్వర్లు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ప్రత్యూష, కోసూరి సుబ్బారావు, జెడ్డా శేఖర్ బాబు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## తితిదే అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.1.08 కోట్లు విరాళం



**తిరుమలఏప్రిల్ 18, వుదయం ప్రతినిధి:** : తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విజయవాడకు చెందిన వెలగపూడి విజయలక్ష్మి రూ.1.08 కోట్లు విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని తితిదే ఆదనపు ఈవో క్యాంప్ కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి శనివారం సాయంత్రం ఆమె అందజేశారు.

# నీటిని కాపాడుకుంటేనే భవిష్యత్తు

**భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే**



**కావలి, ఏప్రిల్ 18, వుదయం ప్రతినిధి:** నీటిని కాపాడుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని, నీటిని వృధా చేయకూడదని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం కావలి పట్టణంలోని మందాడి చెరువు వద్ద నిర్వహించిన నీటి వనరుల పునరుద్ధరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెరువు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. ముఖ్యంగా చెత్త పేరుకుపోవడం, నిర్వహణలో ఉన్న లోపాలపై మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి ప్రస్తుతం జరుగుతున్న పనులు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పలు పారిశుధ్య కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భూగర్భ జలాలు పెంచుకునేలా నీటిని నిల్వ చేసే విధంగా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకువాలని తెలిపారు. మందాడి చెరువు శుభ్రత, నిర్వహణ కోసం స్థానిక కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తూ, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, సిబ్బంది, స్థానిక నాయకులు మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.






# విద్యుత్ అధికారులే కనెక్షన్ కట్ చేసిన భవనం అది..!

ఆ భవనంలో ఓ సర్వీస్ సెంటర్ అద్దెకు కొనసాగుతుంది
విద్యుత్ కనెక్షన్ లేని భవనంలో వెలుగులు ఎలా వచాయి..?
దాదాపు 5నెలలుగా బిల్ స్టాప్ లో ఉన్న భవనంలో వెలుగులు
యదేచ్ఛగా అందులో మాత్రం విద్యుత్ సరఫరా ఎలా సాధ్యం..?
విద్యుత్ అధికారులకు బిల్డింగ్ యజమాని పిర్యాదుతో వెలుగులోకి
పరిశీలించిన ఏ.డి.ఈ రవికుమార్ రెడ్డి
పొంతన లేని సమాధానాలతో అధికారులు
నోటీసు ఇవ్వనున్నట్లు తెలిపిన ఏ.డి.ఈ రవికుమార్ రెడ్డి



**కావలి, ఏప్రిల్ 18, వుదయం ప్రతినిధి:** మనిషి మనుగడకు అన్నీ ఉండి కూడా ఇంట్లో వెలుగు లేకపోతే అది అంధకార జీవితమే కదా.., ఒక పూట తిండి లేకపోయినా మనిషి ఉండగలరు కానీ ఇంటికి విద్యుత్ కనెక్షన్ లేకపోతే, బిల్లు కట్టకపోతే అది అవమానంగా ఫీల్ అవుతున్న దినాల్లో ఉన్నాము. బిల్ కట్టని వాటికి ఎలక్ట్రిసిటీ అధికారులు వెంటనే వచ్చి వైర్లు కట్ చేసి వెళ్తుంటే అవమానంగా బాధపడుతాము. అయితే అందుకు భిన్నంగా కావలి పట్టణం బిట్.2 ఉదయగిరి బ్రిడ్జి ఆనుకొని ఉన్న సౌత్ జనతాపేటలో ఓ భవనానికి మాత్రం ఏకంగా ఐదు నెలలుగా బిల్లులు కట్టకపోయినా, అధికారులు వచ్చి వైర్లు కట్ చేసినప్పటికీ విద్యుత్ మాత్రం యదేచ్ఛగా వెలుగుతూ దర్శనం ఇస్తుంది. తిప్పరెడ్డి వెంకట శేషమ్మ పేరున 3211400010105 సర్వీస్ నెంబర్ తో, కాకుటూరి శైలజ పేరుతో 3211400012990 సర్వీస్ నెంబర్ తో, పువ్వాడి లక్ష్మీ కుమారి అనే పేరుతో 3211400010104 సర్వీస్ నెంబర్ తో ఇలా మూడు మీటర్లు కలిగిన బిల్డింగ్ అది. దానిని కొంతమందికి రెంట్ కి ఇచ్చి ఉన్నారు. కింద అద్దెకు ఉన్నవారు ఖాళీ చేసినప్పటికీ, పైన ఓ సర్వీస్ సెంటర్ నడుపుతున్న యజమాని కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఆ బిల్డింగ్ యజమాని విద్యుత్ బిల్లు లు కట్టడం ఆపడంతో విద్యుత్ శాఖ అధికారులు ఆ భవనం నకు ఉన్న మూడు మీటర్ లకు కనెక్షన్ కట్ చేశారు. మెడమీద ఉన్న సర్వీస్ సెంటర్ లో దాదాపు 5 నెలలుగా విద్యుత్ సరఫరా ఎలా సాగుతుంది అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆనోటా, ఈ నోటా పడి ఆ సమాచారం ఆ బిల్డింగ్ యజమానికి తెలిసి బిల్ స్టాప్ అయిన భవనానికి తిరిగి ఎలా సప్లయ్ వస్తుంది అని గమనించి విద్యుత్ శాఖ కావలి బిట్.2 ఏఈ వసంత కుమార్, ఏ.డి.ఈ రవికుమార్ దృష్టికి తెచ్చి పిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఏ డి ఈ రవి కుమార్ రెడ్డి ఆ సర్వీస్ సెంటర్ నడుపుతున్న భవనం సందర్శించడం జరిగింది. అయితే విద్యుత్ సరఫరా కట్ చేసిన బిల్డింగ్లో విద్యుత్ కొనసాగుతూ ఉండడం ఏడీఈ గుర్తించారు. ఈ విషయమై వుదయం ప్రతినిధి వివరణ కోరగా బిల్డింగు యజమాని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్షన్ కు వచ్చి పరిశీలించినట్లు తెలిపారు. సందర్భంగా ఏ.డి.ఈ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ పోల్ నుంచి కట్ చేసి ఉన్నామని, అయితే రూమ్ లోపట ఓ మీటర్ పెట్టుకుని అద్దెకు ఉన్న సర్వీస్ సెంటర్ వారు విద్యుత్ కనెక్షన్ వాడుకుంటున్నారని తెలిపారు. ఆ మీటర్ ఎక్కడిది అని అడుగగా, ఆ మీటర్ ఈ పరిసర ప్రాంతం నకు చెందినది కాదు అన్నారు. అలాంటి మీటర్ ఇక్కడ వాడవచ్చునా.. అంటే దానికి సమాధానంగా వాడకూడదు, కనుక వారికి నోటీస్ ఇవ్వనున్నట్లు అధికారి రవికుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం వారు అక్రమంగా వాడుతున్న మీటర్ సర్వీస్ నెంబర్ ను గృహ యజమానులు అడగడంతో పొంతనలేని సమాధానంతో, విషయం చెప్పడం లేదని తెలిసింది. అంటే ఏ.డి.ఈ దాటవేశారు అని, ఆ సర్వీస్ సెంటర్ నడుపుతున్న యజమాని కి, విద్యుత్ శాఖ అధికారులకు మధ్య జరిగిన లోపాయి కారీతనం ఏమిటని పలు విమర్శలకు తావిస్తుంది. అక్రమ విద్యుత్ వాడుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వీరు అక్రమంగా విద్యుత్ వాడటం వలన ఆ విద్యుత్ బిల్లు భారం ఆ చుట్టుప్రక్కల ఉన్న సర్వీస్ మీటర్ల వారిపై భారం పడుతుంది అనే అనుమానాలు వస్తూ పలువురు విమర్శలు చేస్తున్నారు. నెలకు దాదాపుగా 6 నుంచి 8వేలు విద్యుత్ బిల్లు వస్తున్న సర్వీస్ నుంచి బిల్లు ఆగితే ఆ భారం పక్క వారికి పడుతుంది అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యుత్ శాఖ లైన్ మెన్, ఏఈ లకు తెలియకుండా ఈ భవనంలో దాదాపు నాలుగు నెలలుగా ఎలా విద్యుత్ కనెక్షన్ కొనసాగుతుంది అనే అనుమానాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ భవనంలో సర్వీస్ సెంటర్ నడుపుతున్న నిర్వాహకుడు విద్యుత్ శాఖ సిబ్బందితో అక్రమ విద్యుత్ కనెక్షన్ కొనసాగిస్తున్నాడేమో అనే విమర్శలకు తావిస్తున్నట్లు బిల్డింగ్ యజమానుల నుండి విమర్శలు వస్తున్నాయి. ఒక పేద కుటుంబానికి చెందిన వారు కరెంటు బిల్లు కట్టలేక నాలుగు రోజులు ఆలస్యం చేస్తే ఆ ఇంటిని విద్యుత్ కనెక్షన్ కట్ చేసి మరుసటి రోజే వారు బిల్లు కడితే తప్ప విద్యుత్ ఇవ్వము అని చెప్పే ఈ విద్యుత్ శాఖ అధికారులు తీరుపై ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఉదయగిరి బ్రిడ్జి ఆనుకొని ఉన్న మేడ మీద కనిపిస్తున్న ఈ సర్వీస్ సెంటర్ లో నిత్యం విద్యుత్ వెలుగులు కనిపిస్తూ ఉంటే వారి గురించి ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నేరెత్తినట్లు నిద్రావస్థలో ఉన్న ఈ విద్యుత్ శాఖ అధికారులపై బిల్డింగ్ యజమానికే కాకుండా, పరిసర ప్రాంత ప్రజలకు కూడా పలు అనుమానాలు తావిస్తుంది. ఈ విషయంపై ఆ బిల్డింగ్ యజమాని కుటుంబ సభ్యులు స్థానిక విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టకపోతే ఉన్నతాధికారులకు విద్యుత్ శాఖ సీఎండి కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజేశారు.

# ప్రశ్నించే గొంతును సంకెళ్లతో ఆపలేరు

**రెడ్ బుక్ రాజ్యాంగంతో పరిపాలన మరింత దిగజారుస్తున్నారు**

**మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డ.**



**ఆత్మకూరుఏప్రిల్ 18, వుదయం ప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో అవినీతి, అభివృద్ధిపై ఎవరు ప్రశ్నించినా వారిని అక్రమంగా అరెస్ట్ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రశ్నించే గొంతును సంకెళ్లతో ఆపలేరని, అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తూనే ఉంటారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్పష్టం చేశారు.మర్రిపాడు మండలం పల్లవోలు పంచాయతీ తిక్కవరంలో వైఎస్సార్సీపీ మండల యువత అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామి, విద్యార్థి విభాగ అధ్యక్షుడు గంగినేని విజయ్ కుమార్ లు ఇటీవల అరెస్ట్ అయి జైలు నుండి బెయిల్ పై రావడంతో వారిని విక్రమ్ రెడ్డి కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడం లేదని, మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందన్నారు. నారాయణస్వామి కూటమి ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటారని, దీనిని మనసులో పెట్టుకుని రాజకీయ, అధికార యంత్రాంగం అంతా కలసి అతనిపై కక్ష కట్టి మరీ జైలుకు పంపారని, దీనిని బట్టి చూస్తే ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు.అదే విధంగా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధి శ్రీహరి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని, తమను ప్రశ్నిస్తే జవాబు ఇలాగే చెబుతామన్నట్లుగా పాలకులు తీరు ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటినప్పటి నుండి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు ఎక్కువయ్యాయని, ఇది ఇలాగే కొనసాగితే న్యాయపోరాటాలకు సిద్దమవుతారన్నారు.రాజధాని అమరావతి విషయంలో రెండు లక్షల కోట్లతో అభివృద్ధి చేయాలంటే ఆ భారమంతా ప్రజల మీదే పడుతుందనే ఉద్దేశ్యంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే అభివృద్ధి చెందిన మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలిపి, తక్కువ ఖర్చుతో బృహత్తర ప్రణాళికతో రాజధాని ఏర్పాటు చేసుకోవచ్చునని, మిగిలిన డబ్బుతో రాష్ట్ర మంతా అభివృద్ధి వైపు నడపవచ్చునని తెలిపారన్నారు. మావిగన్ పై వైఎస్సార్సీపీ సోషల్ మీడియా, మీడియా ప్రజల్లోకి తీసుకెళ్తుంటే వారి గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేయడం ఇలా చేయడం సరికాదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా గమనించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం ఇలాగే కొనసాగితే మూడు సంవత్సరాల్లో 14 లక్షల కోట్లు ప్రజలపై భారం పడుతాయని, అభివృద్ధి ఆగిపోతుందని, గ్రామాల్లో ప్రజలు కొట్టుకునే పరిస్థితులు ఏర్పడుతాయని, రాష్ట్రం ఆర్థికంగా మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతే భవిష్యత్తు తరాలుగా మనమిచ్చేందుకు ఏమి మిగలదని, కూటమి ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలని.

రాష్ట్రాభివృద్ధి కోసం చేస్తున్న ప్రతిపాదనలు స్వీకరించి రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతినకుండా చూడాలని కోరుతున్నామన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ



**విజయవాడ ఏప్రిల్ 18 వుదయం ప్రతినిధి:** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం దేశ మహిళల ఆకాంక్షలకు విరుద్ధమని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు తీసుకువచ్చిన చారిత్రక బిల్లును అడ్డుకోవడం అనేది కోట్లాది మహిళల న్యాయమైన హక్కులను కాలరాయడమేనన్నారు. దేశ రాజకీయ వ్యవస్థలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అత్యవసరతను విపక్షాలు అర్థం చేసుకోలేకపోయాయని విమర్శించారు. మహిళలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు, పాలనలో కీలక భాగస్వాములని, వారి గొంతుకను వినిపించే వేదికగా ఈ బిల్లు ఎంతో కీలకమని అన్నారు."మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అనేది సామాజిక న్యాయం, సమానత్వం వంటి రాజ్యాంగ విలువలకు విరుద్ధం. ఇది కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదు, దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టే చర్య" అని గద్దె అనురాధ పేర్కొన్నారు.ఇంకా ఆమె మాట్లాడుతూ, మహిళలకు రాజకీయాల్లో స్థానం కల్పిస్తేనే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ అవకాశాన్ని కోల్పోవడం దేశానికి నష్టం అని చెప్పారు. మహిళా సాధికారతపై మాటలకే పరిమితం కాకుండా, చర్యల ద్వారా నిబద్ధతను చూపాల్సిన సమయం ఇదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ మహిళా సాధికారత పట్ల ఉన్న చరిత్రను గుర్తుచేస్తూ, ఎన్టీఆర్ మహిళల అభ్యున్నతికి పునాది వేసిన మహానేత అని తెలిపారు. మహిళలకు ఆస్తిలో హక్కులు కల్పిస్తూ సమాజంలో గౌరవప్రదమైన స్థానం ఇవ్వడంలో ఎన్టీఆర్ తీసుకున్న చారిత్రక నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. దాని సాగింపుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటి నుంచి కూడా ఒక మహిళా పారిశ్రామిక వేత్త ఉండాలని ఆశీస్తూ, కోటి మంది డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేశారని తెలిపారు. డ్వాక్రా మహిళలు ఉత్పత్తులు ఐక్యరాజ్య సమితికి స్థాయికి చంద్రబాబు తీసుకువెళ్లారని గుర్తు చేశారు. ఆ దిశలోనే టీడీపీ ఎప్పటికీ మహిళల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా విపక్షాలు తమ అసలు వైఖరిని బయటపెట్టాయని, మహిళల ఓట్ల కోసం మాత్రమే రాజకీయాలు చేస్తూ, వారి హక్కుల విషయంలో వెనక్కి తగ్గడం దురదృష్టకరమని గద్దె అనురాధ మండిపడ్డారు. ఇది మహిళలపై రాజకీయ ద్రోహమని, దీనికి మహిళలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.

చివరిగా, మహిళా హక్కుల పరిరక్షణలో టీడీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో మహిళల సాధికారత కోసం మరింత బలమైన పోరాటం కొనసాగిస్తామని గద్దె అనురాధ తెలిపారు. మహిళలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని ఆమె స్పష్టం చేశారు..

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకుని నిల్వ చేసుకోవాలి



**విజయవాడ ఏప్రిల్ 18 వుదయం ప్రతినిధి:** వర్షం పడినప్పుడు ప్రతి నీటి బొట్టును భూమిలోకి వెళ్ళేలా చేసి భూమిలో నిల్వ ఉంచుకుని మన భవిష్యత్ అవసరాల కోసం వినియోగించుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. అందుకు తమ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి అవగాహన పెంచుకుని నీటి సంరక్షణ చర్యల్లో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ క్రీస్తురాజుపురం రోడ్డులో ఉన్న క్రైస్ట్ ది కింగ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని, అందువల్ల పాఠశాలల్లో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులు, మహిళల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోడి స్వచ్ఛ భారత్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలు, డ్వాక్రా మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టారన్నారు. స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ జలధార-జలహారతి పేరుతో నీటిని పొదుపు చేయడంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. నీరు కలుషితం కాకుండా ఏమి చేయాలనేది, నీటి నిల్వ, నీటి సంరక్షణ వంటి విషయాలపై అధికారులు ప్రజలకు వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తారన్నారు. మన అవసరాలను నీరు చాలా అవసరమని, నీటిని ఎలా నిల్వ చేయాలనే, భూమిలోకి నీటిని ఎలా పంపాలనే విషయంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం వెల్లివిరుస్తుందని, వాతావరణ కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చునని చెప్పారు. వర్షం నీటిని ఒడిసి పట్టి భూమిలో నిల్వ ఉంచుకుని మన అవసరాలను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలోనే అనేక సార్లు చెప్పారని, అందులో భాగంగానే ప్రతి నెలా మూడో శనివారం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అందులో విద్యార్థులను, డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. నీటి భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ పుష్ప మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన సంరక్షించాలన్నారు.టీడీపీ నాయకుడు నందిపాటి దేవానంద్ మాట్లాడుతూ వేసవిలో నీటి అవసరం చాలా ఉందని, నీటిని వృధా చేయకుండా పొదుపుగా ఉపయోగించాలన్నారు. కొండ ప్రాంతాల్లోని వాసులు నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతుంటారన్నారు. నిర్లక్ష్యం వీడి నీటిని పొదుపుగా ఉపయోగించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చులకూర అజయ్‌కుమార్, యలమంచిలి రాజేష్, దోమకొండ రవి, నర్రా సుబ్బారావు, షేక్ షరీఫ్, నామిళ్ళపల్లి రామారావు, రాచమళ్ల ఆంజనేయులు, బొరుగడ్డ వరప్రసాద్, అనీఫ్, కట్టవరపు కిషోర్, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఎఎంహెచ్ గోపాల్ నాయక్, సీడీవో ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్‌జీఓ చేవెళ్ల నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక

## శివకుమార్‌కు మరోసారి అధ్యక్ష పదవి – ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం



**చేవెళ్ల ఎప్రిల్ 18, వుదయం ప్రతినిధి**
చేవెళ్ల తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం (టీఎన్‌జీఓ) చేవెళ్ల నియోజకవర్గం నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం ఘనంగా జరిగింది.మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఎన్నికల అధికారిగా పాలుబాయ్ ఈశ్వర్ వ్యవహరించారు. నూతన కార్యవర్గంఅధ్యక్షుడు: జె. శివకుమార్ (పంచాయతీ కార్యదర్శి, అలూరు) ఉపాధ్యక్షురాలు: జ్యోతి (హాస్టల్ వార్డెన్, షాబాద్)కార్యదర్శి: డి. శ్యామ్ రావు (జూనియర్ అసిస్టెంట్, షాబాద్) సంయుక్త కార్యదర్శి (మహిళా విభాగం): వాసవి రెడ్డి (పంచాయతీ కార్యదర్శి, ఈర్లపల్లి)ఆర్గనైజింగ్ కార్యదర్శి: జి. మహేందర్ (మార్కెటింగ్ కార్యదర్శి) కోశాధికారి: ఆనంద్ సింగ్ (జూనియర్ అసిస్టెంట్, ఎస్టీఓ చేవెళ్ల)ప్రచార కార్యదర్శి: బి. సంగారెడ్డి (పంచాయతీ కార్యదర్శి, గొల్లపల్లి)కార్యవర్గ సభ్యులు: కె. నర్సింహులు (మిషన్ భగీరథ)మహిళా కార్యవర్గ సభ్యురాలు: వినోద (సీనియర్ అసిస్టెంట్, ఆలూరు)బాధ్యత మరింత పెరిగింది శివ కుమార్అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి ఎన్నికైన జె. శివకుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుఎంపీడీవో హిమబిందు, టీఎన్‌జీఓ జిల్లా నాయకులు, ఇతర అధికారులు మరియు సభ్యులు పాల్గొన్నారు.చేవెళ్ల నియోజకవర్గంలో టీఎన్‌జీఓ సంఘం మరింత బలోపేతం కావడానికి నూతన కార్యవర్గం కీలక పాత్ర పోషించనుంది.

# బాల కేంద్రంలో అడ్మిషన్స్ ప్రారంభం



**నారాయణపేట టౌన్ ఎప్రిల్ 18, వుదయం ప్రతినిధి**
బాలకేంద్రంలో ఈనెల 25వ తేది నుండి 6సంవత్సరాలనుండి 14సంవత్సరాల చిన్నారులకు సాయంత్రం 5గంటల నుండి 7గంటల వరకు నృత్యం గాత్రం చిత్రలేఖనం తబల సితార్ రిదం ప్యాడ్ అంశాలను 41రోజులు వేసవి శిక్షణ శిబిరం అడ్మిన్స్ ప్రారంభమైనట్లు ఓబీసీ విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు 50రూపాయలు ఎస్సి ఎస్టీ విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ నిస్తున్నట్లు బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు.శనివారం బాల కేంద్రంలో వేసవి శిక్షణ శిబిరం లో కళలు నేర్చుకొనేందుకు 11 మంది చిన్నారులు అడ్మిషన్స్ పొందారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి సాయినాథ్ అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి రమణ ప్రారంబించారు అనంతరంవారు మాట్లాతు వేసవి సెలవులను వృధా చేయాకుండా బాలకేంద్రంలోతమకు నచ్చినకళలు నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్ తదితరులు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమని సద్వినియోగం చేసుకోవాలి....

## చెంగోలు గ్రామంలో టీబీ, ఎక్స్రే, తెమ్మడ పరీక్షలు నిర్వహించిన అధికారులు.... జినుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి రషీద్ క్యాంప్ పరిశీలించారు




**తాండూర్ ఎప్రిల్ 18, వుదయం ప్రతినిధి**
జుల టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి ఏం ఎల్ హెచ్ పి కల్పన అన్నారు శనివారం తాండూరు మండల పరిధిలోని చెంగోల్ అల్లాపూర్ గ్రామాల ప్రజలకు టిబి పై అవగాహన కార్యక్రమం నిర్వహించి వివిధ పరీక్షలు నిర్వహించారు రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం జ్వరం రావడం, ఆకలి లేకపోవడం లాంటి లక్షణాలు ఉన్న వారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాంపులో 145 మందికి పరీక్షలు నిర్వ హించగా 25 మందికి తేమడ పరీక్షలు, 60 మందికి ఎక్స్రేలు తీసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ నర్సమ్మ,, వెంకటేష్ సురేష్ గౌడ్, ఏఎన్ఎం నర్మదా, ఆశ కార్యకర్తలు వెంకటమ్మ, అనంత లక్ష్మి,

# పాగుంట ఎంకన్న ఆలయంలో వసూళ్ల రాజ్యం..?

## భక్తులపై పూజారుల దౌర్జన్యం ఆరోపణలు



**గద్వాల, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి)**
గద్వాల నియోజకవర్గంలోని కేటిదొడ్డి మండలం పాగుంట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజారుల వసూళ్ల వ్యవహారం భక్తుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. దూర ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకునేం దుకు వచ్చే భక్తులపై పూజారులు అనుచి తంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆలయంలో దసంగాలు, గండ దీపం, ప్రత్యేక పూజల పేరుతో రూ.500 నుంచి రూ.1000 వరకు చెల్లించే భక్తులకు ప్రత్యేక సత్కారం మర్యాదలు అందిస్తున్నారని, డబ్బులు చెల్లించలేని భక్తులపై అనుచితం గా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు ఇదెక్కడి న్యాయం? అంటూ బాధిత భక్తులు ప్రశ్నిస్తున్నారు. దేవాలయాల్లో అందరికీ సమాన సేవలు అందించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఇలాంటి వ్యవహా రాలు కొనసాగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ఘటనపై దేవాదాయ శాఖ అధికారులు వెంటనే దృష్టి సారించి సంబంధిత పూజారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు ఇదిలా ఉండగా ఆరోపణ లపై ఆలయ వర్గాల నుంచి స్పందన ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్న వెంకన్న స్వామి భక్తులు

# అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం – మహిళా బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



**దౌల్తాబాద్, ఏప్రిల్ 18 (వుదయం):**
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసినందుకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. నాయకులు మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి సంబంధించిన బిల్లుపై అన్యాయం జరిగిందని, దీనికి వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మా అమ్మ షాపూర్ మాజీ సర్పంచ్ రామస్వామి గౌడ్, ఉప సర్పంచ్ కర్ణాకర్, ఉపాధ్యక్షులు మిర్గం రమేష్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అరుణ, మండల నాయకులు గణేష్ యాదవ్, కిషన్ డాక్టర్, బూత్ అధ్యక్షులు శివ గౌడ్, రాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.అలాగే కార్యకర్తలు తొడంగి రాకేష్, చంద్రము, స్వామి, కిష్టయ్య, సోను, శ్రీకాంత్ తదితరులు కూడా పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.నిరసన కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం నాయకులు శాంతియుతంగా కార్యక్రమాన్ని ముగించారు.

# మానవతను చాటుకున్న పులిమామిడి రాజు



**సదాశివపేట వుదయంఏప్రిల్ 18 (వుదయం):**
సదాశివపేటపట్టణంలోని పాత పెరుమాళ్ళ ఆలయ సమీపంలో జాతీయ రహదారి 65 వద్ద గల ముస్లిం సోదరులకు చెందిన కబ్రస్తాన్ ప్రాంగణంలో చాలా రోజుల నుండి నీటి సమస్య ఉందని, వారు పులి మామిడి రాజును కలిసి చెప్పిన వెంటనే కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు స్పందించి తనసొంత నిధులతో బోరు బావిని వేయించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు. కబ్రస్తాన్‌కు వచ్చే ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ బోరు బావి ఉపయోగ పడుతుందన్నారు. ఈ నూతన బోరుబావి ఏర్పాటుతో ప్రస్తుతం అక్కడికి వచ్చే ప్రజలకు మంచి నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు కౌన్సిలర్ పులి మామిడి మమత రాజు సేవాభావాన్ని అభినందిస్తూ, ప్రజల సమస్యలపై చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని వారిని కోరడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో కబ్రస్తాన్ కమిటీ సభ్యులు అక్బర్ హుస్సేన్, మక్సూద్, మహమ్మద్ ఫయాజ్, సర్వర్, అన్వర్, పర్వేజ్, హాజీ పటేల్, హర్షద్, రఫీ, జబ్బార్ మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో 100 మంది కూలీల లక్ష్యం దిశగా చర్యలు. – డీఆర్డీఓ జయదేవ్ ఆర్య



**దౌల్తాబాద్ ఏప్రిల్ 18 (వుదయం):**
ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల ద్వారా కనీసం 100 మంది కూలీలకు పని కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డిఆర్డిఓ) జయదేవ్ ఆర్య అధికారులను ఆదేశించారు.శనివారం రాయపోల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అవసరమైన పనులను ముందుగానే గుర్తించి ప్రణాళికా బద్ధంగా అమలు చేస్తేనే కూలీలకు నిరంతర ఉపాధి కల్పించవచ్చని తెలిపారు.గ్రామాల వారీగా అవసరాలను గుర్తించి ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా రూపొందించాలని సూచించారు. చెరువుల పునరుద్ధరణ, మురుగు కాలువల శుభ్రత, చెత్త నిర్వహణ, రహదారి పక్కన మట్టి పనులు వంటి పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని అన్నారు. పనుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ట్రాక్టర్ల ద్వారా చెత్తను క్రమం తప్పకుండా సేకరించి డంపింగ్ షెడ్‌లకు తరలించాలని సూచించారు.మురుగు నీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి దోమల వ్యాప్తి నివారించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, బోర్లు, ట్యాంకులు, పైపులైన్లను సకాలంలో మరమ్మతులు చేయాలని ఆదేశించారు.


# గుండారం గ్రామంలో 7వ వార్డులో విద్యుత్ సమస్యలకు పరిష్కారం



**బెజ్జంకి, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుండారం గ్రామంలో 7వ వార్డులో గత కొంతకాలంగా విద్యుత్ స్తంభాల లేమి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. శిథిలావస్థకు చేరిన పాత స్తంభాల స్థానంలో అధికారులు ఈరోజు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు.విద్యుత్ లైన్ల పునరుద్ధరణతో లోవోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను త్వరగా పరిష్కరించినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట విద్యుత్ అధికారి, 7వ వార్డు సభ్యులు ఎలుక శ్రీశైలం, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి భీమయ్య గౌడ్, 9వ వార్డు సభ్యులు బొప్పన శీను, అలాగే స్థానికులు గుర్రాల శ్రీనివాస్, పుల్లయ్య భాను ప్రకాష్, కందిపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలను పెంచాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



**వికారాబాద్, ఏప్రిల్ 18: (వుదయం ప్రతినిధి):**
సంక్షేమ వసతి గృహాలు , గురుకుల పాఠశాలలో ప్రవేశాలను పెంచాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. శనివారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలపై వసతి గృహ సంక్షేమ అధికారులు, గురుకులాల జిల్లా కోఆర్డినేటర్లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లతో జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంక్షేమ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ డైట్, కాస్మోటిక్ చార్జింగ్ లను పెంచిందని ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేస్తూ వారిలో అవగాహన కల్పించి వసతి గృహాల్లో ప్రవేశాలను పెంచే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలతో పాటు, మరమ్మత్తు పనులు చేపట్టే విధంగా ఇంజనీయర్ అధికారులను సమన్వయ పరచుకోవాలని కలెక్టర్ సూయించారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు వసతి గృహాల్లో చేరే విధంగా ప్రచారాలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ క్యాంపు లపై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల నైపుణ్య అభివృద్ధికి అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో సంక్షేమ కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధుల ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడాలని కలెక్టర్ తెలిపారు. జూమ్ మీటింగ్ లో సీఈవో సుధీర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎస్సీడీఓ జయపాల్ రెడ్డి, డిబిసిడిఓ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మాటలో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా



**దౌల్తాబాద్, ఏప్రిల్ 18 (వుదయం):**
దుబ్బాక ప్రాజెక్ట్ దౌల్తాబాద్ సెక్టార్ పరిధిలోని దొమ్మాట గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ రేణుక గ్రామస్తులకు పోషకాహారం ప్రాముఖ్యతతో పాటు పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, ముఖ్యంగా చిరుధాన్యాలను ఆహారంలో ఎక్కువగా వినియోగించాలని సూచించారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు.గ్రామ సర్పంచ్ అంజనేయులు మాట్లాడుతూ తల్లులకు పౌష్టికాహారం అవసరంపై అవగాహన కల్పిస్తూ, అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అర్హులైన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, హెల్త్ సూపర్వైజర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ రేణుక, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ఇందిరా, యేసుమణి, శ్యామల, సునీత, రజని, నాగరాణి, బాలమణి, యశోద, కృష్ణవేణి, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.
పోషణ పక్షం కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో పోషకాహారం, బాలల విద్యపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# 6వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం – గ్రామ అభివృద్ధికి కీలక అడుగు



**దౌల్తాబాద్, ఏప్రిల్ 18 (వుదయం):**
అందరికీ కేంద్రమైన దౌల్తాబాద్ లోని 6వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ముచ్చ మర్రి అనురాధ-రమేష్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాలనీ వాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందించడమే లక్ష్యంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డు సభ్యులు అల్వాల వంశీ, తూర్పు శ్రీకాంత్, ముక్కెర రేణుక నర్సింలు, పాపగౌని ప్రవీణ్ గౌడ్, కేంసారం నాగరాజు, తలారి నవనీత ఏసు, జీర్కపల్లి ఇంద్ర నర్సింలు, జాలిగామ సులోచన శివకుమార్, కర్రోళ్ల రజిత మల్లేశం, జీర్కపల్లి నాగమణి నర్సింలు, విస్లావత్ లక్ష్మీ చందర్, మాజీ 7వ వార్డు సభ్యుడు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

# బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ భరోసా



**మెదక్ జిల్లా ఏప్రిల్ 18: (వుదయం ప్రతినిధి):**
)నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మంగళి రాజేశ్వరికి మంజూరైన రూ.12 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం సర్పంచ్ నరేందర్ చేతుల మీదుగా అందజేశారు. అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన రాజేశ్వరి కుటుంబానికి ఈ నిధులు మంజూరయ్యాయి. చెక్కు మంజూరుకు సహకరించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, మంగళి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభునిపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంపై అవగాహన



**దుబ్బాక, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి)**
అంగన్వాడీలో గర్భిణీలకు, తల్లులకు, చిన్నారులకు అందె సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పద్మనాభుని పల్లి గ్రామ సర్పంచ్ వేముల అరుణ రాజేశం, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప అన్నారు.శనివారం దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని తిమ్మాపూర్ సెక్టార్ పద్మనాభునిపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం షెడ్యూల్‌లో భాగంగా 0 నుండి 6 సంవత్సరాల పిల్లల పోషణ, ఆరోగ్యం, మెదడు అభివృద్ధిపై తల్లి దండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లి దండ్రులు, సంరక్షకులు పిల్లల ఎదుగుదలను ప్రోత్సహించడంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. స్థానికంగా లభించే వస్తువులతో పిల్లలకు బొమ్మలు తయారు చేసి వారి సృజనాత్మకతను పెంపొందించాలని, అక్షరాస్యత ప్రాముఖ్యతపై కూడా వివరించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే "ఆరోగ్య లక్ష్మి" కమిటీపై అవగాహన కల్పించి, అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదగిరి, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి స్వామి, హెల్త్ సూపర్వైజర్ శోభారాణి, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత వికారాబాద్ కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి



**వికారాబాద్ ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి)**
: రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని, హెల్మెట్ ధరించడం అనేది ఒక బాధ్యతగా కాకుండా అలవాటుగా మారాలని వికారాబాద్ పట్టణ సి.ఐ. రఘు కుమార్ పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్‌లోని సంకల్ప విద్యా పీఠం ను సందర్శించి ఆ పాఠశాల చైర్మన్, కెమిస్ట్రీ అధ్యాపకులు ధన్ శెట్టి ని సీఐ ప్రత్యేకంగా సన్మానించారు.20 సంవత్సరల క్రితం కేవలం 50 రూపాయల చలాన్ పడినప్పటి నుండి ఇప్పటివరకు హెల్మెట్ లేకుండా బండి తీయని ధన్‌శెట్టిని సి.ఐ అభినందించారు పట్టణంలో హెల్మెట్ సార్ గా గుర్తింపు పొందిన ఆయనను స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి వికారాబాద్‌ను ప్రమాద రహితంగా మార్చాలని సి.ఐ కోరారు.
నిర్లక్ష్యం ప్రాణాలనే కాక కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తుందని సిఐ రఘుకుమార్ హెచ్చరించారు.

# వికారాబాద్‌లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం:



**వికారాబాద్, ఏప్రిల్ 18: (వుదయం ప్రతినిధి):**
క్వింటాలుకు రూ. 2,400 మద్దతు ధర తెలంగాణ శాసనసభ సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం వికారాబాద్ డిసిఎంఎస్ కార్యాలయ ప్రాంగణంలో మార్క్ఫెడ్, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మక్కలకు క్వింటాలుకు 2,400 రూపాయల మద్దతు ధర నిర్ణయించిందని, రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లేశం, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి. రాజశేఖర్ రెడ్డి, చిగుళ్లపల్లి రమేష్, డీసీఎంఎస్ మేనేజర్ సుదర్శన్ రెడ్డితో పాటు పలువురు ఏఎంసీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు మరియు నాయకులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణం లోని హజరత్ మహబూబ్ పాశ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి



సంగారెడ్డి వుదయం సదాశివపేట పట్టణం లోని హజరత్ మహబూబ్ పాశ దర్గా లో జరిగిన ఉర్సు ఉత్సవాల్లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. గత మూడు రోజులు గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ దర్గా లో హజరత్ సయ్యద్ షా మహమ్మద్ సాహబ్ 422 వ ఉర్సే షరీఫ్ మరియు హజరత్ మహబూబ్ పాశ 52 వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలు సంయుక్తంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా జరిగిన కవ్వాలి కార్యక్రమం ఆహుతులను అలరించింది. కవ్వాలి కార్యక్రమం నిర్వాహకులను, దర్గా కమిటీ సభ్యులను జగ్గారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, కవ్వాలి కార్యక్రమం బాగుందని నిర్వాహకులను అభినందించారు.

